క్లుప్తంగా

కళాశాలపై చర్యలు తీసుకోవాలి



డీఐఈవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిజామాబాద్అర్బన్: బోధన్‌లోని ఓ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు డీఐఈవో రవికుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్, నగర కార్యదర్శి సునీల్,బాలకృష్ణ మాట్లాడుతూ.. బోధన్‌లో ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఇంటర్ ఎగ్జామ్ ఫీజు చెల్లించినా ఆ కళాశాల ఇంటర్ బోర్డుకు ఎగ్జామ్ ఫీజు చెల్లించకపోవడంతో పరీక్ష రాయలేదన్నారు. ఇదేంటని అడిగితే నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. వెంటనే కళాశాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు సాయి, మనోజ్, కిరణ్, అజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల నిలువల తనిఖీ



ఎరువులను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఏవో

సిరికొండ: మండలంలోని సొసైటీల్లో ఎరువుల నిలువలను తహసీల్దార్ రవీందర్‌రావు, ఏవో నర్సయ్య శనివారం తనిఖీ చేశారు. ఖరీఫ్‌లో ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటల సాగు విస్తీర్ణం, ఎరువుల గోదాంల సామర్థ్యం, పంటల సాగుకు కావాల్సిన ఎరువులు ఎంత అవసరం పడతాయి, సొసైటీల్లో ఎంత స్టాక్ ఉంది అనే వివరాలను పరిశీలించినట్లు ఏవో తెలిపారు. సిరికొండ, తూంపల్లి సొసైటీల్లో, గడ్కోల్ సేల్ పాయింట్‌లో 31 మెట్రిక్ టన్నుల యూరియా, 48 మెట్రిక్ టన్నుల డీఏపీ, 74 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

కవిత లేఖను సమర్థిస్తున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్ నాయక్

నిజామాబాద్‌నాగారం: ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌కు రాసిన లేఖను తాము సమర్థిస్తున్నామని నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ నాయకుడు బాదావత్ రమేశ్ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కవిత బీఆర్ఎస్ పటిష్టత కోసం ఎంతో కృషి చేస్తున్నారని, నిత్యం కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్ విషయంలో,అసెంబ్లీలో అంబేడ్కర్ విగ్రహం విషయంలో అనేక సార్లు కాంగ్రెస్ పార్టీని ఎప్పటికప్పుడు ఎండ కడుతున్నారని అన్నారు. కేసీఆర్‌కు కవిత రాసిన లేఖలో మంచి వాలెబుల్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అధికారం పోయాక కేసీఆర్ చుట్టూ ఉన్న కోవర్టులను గుర్తించాలని కింది స్థాయి కార్యకర్తను కూడా గుర్తించాలని కవిత లేక రాసిందని అన్నారు. పార్టీ పటిష్టత కోసమే కవిత లేక రాశారని వీటిని తమ అధినేత కేసీఆర్ గుర్తించి వాటిపై దృష్టి పెట్టాలని కోరారు. కవిత కు తా ము అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు డీకొండ సుధీర్, శ్రీనివాస్ గుప్తా,బి పరుశురాంనాయక్,నాయకులు పాల్గొన్నారు.

పహల్గాం ఘటనపై విచారణ చేపట్టాలి



సదస్సులో మాట్లాడుతున్న ఆకుల పాపయ్య

నిజామాబాద్ సిటీ: పహల్గాంలో పర్యాటకుల హత్యలు, ఆపరేషన్ సిందూర్‌లో దాగి ఉన్న నిజాలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజలకు వాస్తవాలు వివరించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో శనివారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో ఉగ్రదాడికి పాల్పడ్డవారిని కేంద్ర ప్రభుత్వం పట్టుకోలేదని, ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌తో యుద్ధం మధ్యలోనే నిలిపివేయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు లొంగిపోయి మోకరిల్లినట్లుగా ఉందన్నారు. నాయకులు పరుచూరి శ్రీధర్, భూమన్న, నీలం సాయిబాబా, సూర్య శివాజీ, గౌతం కుమార్, శివకుమార్, సత్యం, మార్క్స్, బాలయ్య, మల్లికార్జున్, సాయినాథ్, లక్ష్మి, సంజన, గోపాల్, సంజీవ్, మోహన్, నర్సింగరావు పాల్గొన్నారు.

బల్దియా జిరాక్సులకు రూ. లక్షలు

- మూలనపడ్డ సొంత మిషన్లు
- పదేళ్ల నుంచి ఒకే సెంటర్‌కు పనులు
- బిల్లుల్లో కమీషన్లు..కిక్కిరుమనని సిబ్బంది



బల్దియా కార్యాలయం

నిజామాబాద్ సిటీ: నగరపౌరులు చెల్లించాల్సిన పన్నులను ముక్కుపిండి వసూలు చేస్తున్న బల్దియా అధికారులు వాటిని ఖర్చుచేసే విషయంలో మాత్రం జాగ్రత్తలు పాటించడం లేదు. జిరాక్సులు, ప్రింటింగ్ పేరిట లక్షల రూపాయలు సరైన ధృవీకరణ లేకుండానే బిల్లుల రూపంలో చెల్లిస్తూ ఖజానాను ఖాళీ చేస్తున్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ రాష్ట్రంలోనే మూడో అతి పెద్దది. బల్దియాలోని రెవెన్యూ, శానిటేషన్, ఇంజినీరింగ్, పెన్షన్, మెప్మా విభాగాలకు పెద్ద సంఖ్యలో జిరాక్స్ కాపీలు, ప్రింటింగ్ అవసరమవుతాయి. అన్ని విభాగాల్లో అవసరానికి మించి ప్రింటింగ్ మిషన్లు ఉన్నా.. బయటి సెంటర్లనే ఆశ్రయించడం గమనార్హం.

పక్కన పడేశారు..

మున్సిపల్ కార్యాలయానికి గతంలో లక్షల రూపాయలు వెచ్చించి రెండు జిరాక్స్ మిషన్లు కొనుగోలు చేశారు. వాటిని కొద్దిరోజులు మాత్రమే వాడి పక్కన పడేశారు. లక్షల రూపాయల ప్రింటింగ్ మిషన్లు మూలన పడేశారు. మళ్లీ యథావిధిగా అదే జిరాక్స్ సెంటర్‌లో కాపీలు తీయిస్తున్నారు.

ప్రతి నెలా లక్షల్లో చెల్లింపులు..

జిరాక్సుల పేరిట కార్పొరేషన్ ప్రతి నెలా లక్షల రూపాయలు చెల్లిస్తోంది. కౌన్సిల్ సమావేశం పేరిట సుమారు రూ.3.5 లక్షల బిల్లులు చేశారు. గతంలో చేసిన జిరాక్స్ కాపీలకు రూ.3 లక్షల వరకు బిల్లులు చేశారు. పన్నులకు సంబంధించి డిమాండ్ నోటీసులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం తదితర వాటికి సంబంధించి ప్రింటింగ్, జిరాక్సులకు లక్షల రూపాయల బిల్లులు చేశారు. ఇలా బల్దియా ప్రతి నెలా రూ.2లక్షల నుంచి రూ.3 లక్షల వరకు చెల్లిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ బిల్లులకు కళ్లెం వేయాలని నగర వాసులు కోరుతున్నారు.

మొత్తం అక్కడే..

బల్దియా కార్యాలయానికి కొద్ది దూరంలో ఓ ప్రఖ్యాత జిరాక్స్ సెంటర్ ఉంది. బల్దియాకు సంబంధించిన జిరాక్సులన్నీ అక్కడే చేయిస్తారు. 15ఏళ్లుగా ఇదే జిరాక్స్ సెంటర్లోనే బల్దియా పనులు చేయిస్తున్నారు. ఐడెంటీ కార్డులు సైతం అక్కడే ప్రింటింగ్ చేయించారు. కార్పొరేషన్‌కు చెందిన అటెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిస్టమ్ అడ్మినిస్ట్రేటివ్‌లు ఈ సెంటర్‌లోకి నేరుగా వచ్చి ప్రింటింగ్, జిరాక్స్ తీయించుకుంటారు. వాటి వివరాలు ఓ పుస్తకంలో నమోదు చేస్తారు. ఇక్కడే అసలైన చిక్కు ఉంది. తీసుకున్న జిరాక్స్ కాపీల సంఖ్యకు, బుక్‌లో ఎంట్రీ చేసిన జిరాక్స్‌లకు పొంతన లేదు. ఈ వ్యవహారంలో బల్దియాలో కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అందరి ప్రమేయం ఉంటుందనే ఆరోపణలున్నాయి. బిల్లులో తలాపిడికెడు కమీషన్లు వస్తుండడంతో ఎవ్వరూ కిమ్మనకుండా జిరాక్స్ బిల్లులు పాస్ అయ్యేలా దగ్గరుండి మరీ చేయిస్తున్నారు.

ఇకపై బల్దియాలోనే..



కొన్నేళ్లుగా జిరాక్స్, ప్రింటింగ్ పనులు బయట ఇస్తున్నట్లు తెలిసింది. ఇది సమంజసం కాదు. దీనికి వెంటనే ఫుల్‌స్టాప్ పెడుతున్నాం. రెండు జిరాక్స్ మిషన్లు అందుబాటులో ఉంచుతున్నాం. ఇకపై జిరాక్స్, ప్రింటింగ్ కోసం కోసం ఒక్క పేపర్ కూడా బయటకు వెళ్లదు.

– దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

దేవాలయాల నిర్మాణకర్త అహల్యాబాయి



అహల్యాబాయి చిత్రపటానికి నివాళ్లర్పించిన ఎమ్మెల్యే ధన్‌పాల్, నాయకులు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్:లోకమాత,మహారాణి అహల్యాబాయి హోల్కర్ హిందూ దేవాలయాల నిర్మాణకర్త అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాల సందర్భంగా నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు.అహల్యాబాయి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ద్వారక, వారణాసి, ఉజ్జయిని, నాసిక్, గయ, వైద్యనాథ్ సహా వందలాది దేవాలయాలు, ధర్మశాలల నిర్మాణం చేపట్టారని గుర్తుచేశారు. 1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, మరమ్మతులో ఆమె కృషి ఉందన్నారు. అహల్యాబాయి పాలనలో పక్షపాతం లేకుండా న్యాయ పరిపాలన నిర్వహించడంలో ఖ్యాతిని సంపాదించిందని, అందుకు ఆమె ఏకైక కుమారుడిని చితకబాది మరణశిక్ష విధించడమే నిదర్శనమన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసిన ఇందిరాగాంధీ చరిత్ర కాకుండా అహల్యాబాయి, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమాదేవి, ఛత్రపతి శివాజీని తయారు చేసిన జిజియాబాయి వంటి ధీర వనితల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. హిందువులు దేవాలయాలపై జరుగుతున్న దాడులను హిందువులంతా సంఘటితమై ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, గోపిడి స్రవంతిరెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ ప్రవళిక, జ్యోతి, బీజేపీ మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లను ఆక్రమించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ

ఖలీల్‌వాడి: నగరంలోని దుకాణదారులు, తోపుడు బండ్ల వారు రోడ్డును, ఫుట్‌పాత్‌లను ఆక్రమించవద్దని ఏసీపీ ట్రాఫిక్ మస్తాన్ అలీ సూచించారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ట్రాఫిక్ సీఐ ప్రసాద్ దుకాణ సముదాయాల నిర్వాహకులతో తోపుడు బండ్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఒకటవటౌన్ పీఎస్ నుంచి గంజిగేట్-1, దేవి రోడ్డు వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమణ ఎక్కువగా ఉంటోందని వెంటనే దానిని మార్చుకోవాలని సూచించారు. దుకాణ యజమానులు వారి దుకాణాలలోనే వ్యాపారం నిర్వహించుకోవాని, తోపుడు బండ్ల వారు రోడ్డు మీద ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో దుకాణదారులు, తోపుడు బండ్ల వారు పాల్గొన్నారు.

ఇస్లాంపుర కాలనీలో నీటి ఎద్దడి



ఘన్‌పూర్ ఇస్లాంపురా కాలనీలో ట్యాంకరు ద్వారా నీళ్లు పట్టుకుంటున్న కాలనీ వాసులు

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ ఇస్లాంపురా కాలనీలో నీటి ఎద్దడి నెలకొంది. దీంతో కాలనీ వాసుల వినతి మేరకు ట్యాంకరు ద్వారా కాలనీకి నీటి సరఫరా చేస్తున్నారు. అయితే ట్యాంకరు రోజూ రావడం లేదని మూడు రోజులకోసారి వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. జీపీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నప్పటికి అవి కాలనీలో కొందరి ఇళ్లకే సరఫరా అవుతున్నాయని చివరి ఇళ్ల రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో అదనంగా మరో ట్యాంకరును ఏర్పాటు చేసి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

మోటార్లు పెడుతున్నారు

ఘన్‌పూర్ ఇస్లాంపురా కాలనీలో కొందరు తమ నల్లాలకు మోటార్లు బిగిస్తున్నారు. దీంతో చివరకు ఉన్న ఇళ్ల వారికి నీరు రావడం లేదు. ఇటీవల ఆకస్మికంగా తనిఖీ చేయగా ఒకరు మోటారుతో పట్టుబడగా, మరోసారి ఇలా చేస్తే జరిమానా వేస్తామని హెచ్చరించాం. కాలనీకి ప్రతి రోజు రెండు లక్షల లీటర్ల నీటిని (రెండుపూటలా కలిపి) అందిస్తున్నాం. నల్లాలకు ఎవరైనా మోటార్లు పెట్టి పట్టుబడితే చర్యలు తీసుకుంటాం. – రమేష్, పంచాయతీ కార్యదర్శి

వరల్డ్ స్కిజోఫ్రెనియా డే పై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఖలీల్‌వాడిలో ఉన్న డాక్టర్ విశాల్ న్యూరోసైకియాట్రిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వరల్డ్ స్కిజోఫ్రెనియా డే పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాల్ మాట్లాడుతూ.. ప్రజల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కిజోఫ్రెనియా లక్షణాలు, చికిత్సా విధానాలు, ప్రారంభ దశలో గుర్తింపు ప్రాముఖ్యతపై వివరించారు. ప్రజలతో సంభాషించి, స్కిజోఫ్రెనియాకు సంబంధించిన అపోహలు నివృత్తి చేశారు. అవగాహనను మరింత విస్తృతం చేసేందుకు స్కిజోఫ్రెనియా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నవీన్, భవానీ ప్రసాద్, జీవన్ రావు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కల్లెడ గంగాధర్

నిజామాబాద్‌నాగారం:భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటా లు చేస్తామని సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లెడ గంగాధర్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. జిల్లాలో 14 రంగాల కార్మికుల సమస్యల సాధనకు ఈ నెల 26న హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి ఇంటి వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జోడో యాత్రలో రాహుల్ గాంధీ కార్మికులకు అండగా ఉంటామని చెప్పి న్యాయమైన డిమాండ్లు పట్టించుకోవడం లేదన్నారు. ఏడాది కాలంగా కార్మికులకు రావాల్సిన బెనిఫిట్ పెండింగ్‌లో ఉందన్నారు. కార్మికులు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ వేణు, కార్యదర్శి శాంతయ్య, హనీఫ్, పట్టణ అధ్యక్షుడు బాబురావుషిండే, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



భోజనం వడ్డిస్తున్న బాపూజీ వచనాలయ నాయకులు



పేదలకు భోజనం వడ్డిస్తున్న విపుల్‌గౌడ్, నాయకులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజక వర్గాల్లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ నాయకుల మధ్య కేక్ కట్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో, సిరికొండలో మహేశ్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని వచనాలయంలో చైర్మన్ భక్తవత్సలం ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, యువతకు అన్నదానం నిర్వహించారు. అలాగే యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్ రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో ప్రయాణికులకు అన్నదానం చేశారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో గల మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, మారుతీనగర్‌లోని స్నేహ సొసైటీలో తదితర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న జగన్

జక్రాన్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బానోత్ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని ధర్పల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. శనివారం జక్రాన్‌పల్లి మండలంలోని వివేక్‌నగర్ తండాలో మృతుడు బానోత్ శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు బాజిరెడ్డి జగన్ హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, నాయకులు డీకొండ శ్రీనివాస్, కుంచాల రాజు, చింత మహేష్, అక్బర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

అనాథల ఆత్మ శాంతి కోసం..



నిజామాబాద్‌నాగారం: అనాథల ఆత్మశాంతి కోసం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాశీలోని మణికర్ణికా ఘాట్ వద్ద సంప్రదాయ పద్ధతిలో శనివారం కర్మ కాండలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 133 అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయా మత సంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సభ్యులు ఐలేని సంతోష్, ఇందూరు శేఖర్, విష్ణుశ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రానివి రైతు వ్యతిరేక విధానాలు



గడ్కోల్‌లో సభ్యత్వం చేయిస్తున్న రామకృష్ణ

సిరికొండ: కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు పిట్ల రామకృష్ణ ఆరోపించారు. మండలంలోని గడ్కోల్‌లో అఖిల భారత ఐక్య రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కొత్త రైతు చట్టాలతో వ్యవసాయరంగాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని చూస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారాగౌడ్, లింబాద్రి, అనీస్, కిశోర్, కిరణ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,200	వెండి(కిలో)	1,02,500
22 క్యారెట్స్	89,725	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సింగ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
జిల్లిసుకాయ	150	200	గోజగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	35	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	40	60

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 ఏస్(తెలుగు)-1.30, 7.35
మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-4.30, 10.30
స్క్రీన్-2 ఒక బృందావనం(తెలుగు)-11.00
నిశ్శబ్ద ప్రేమ(తెలుగు)-4.30
సింగిల్(తెలుగు)-1.30, 7.30, 10.30
స్క్రీన్-3 ఒక బృందావనం(తెలుగు)-4.30, 10.20
లిలో అండ్ స్టిచ్(ఇంగ్లీష్ 3డీ)-1.30 , 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 మిషన్ ఇంపాజిబుల్ -10.10, .25, 10.40 సింగిల్(తెలుగు)-1.40, 7.55
స్క్రీన్-2 లిలో అండ్ స్టిచ్(3డీ తెలుగు)-11.30,2.00
ఏస్(తెలుగు)-4.30, 10.20
ఒక బృందావనం(తెలుగు)-7.40
స్క్రీన్-3 భూల్ చుక్ మాఫ్(హిందీ)-11.35, 8.00, 10.40
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)-2.15
హిట్(తెలుగు)-4.45
స్క్రీన్ -4 వీరరాజు-1991(తెలుగు)-11.00
వర్షం(తెలుగు)-1.40 -శుభం(తెలుగు)-7.30
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(ఇంగ్లీష్)-5.00, 10.10
లలితామహల్ యమదొంగ దేవి సింగిల్
నటరాజ్ మిషన్ ఇంపాజిబుల్ విజయ్ హిట్

తక్కువ యూరియాతో ఖర్చులు ఆదా



పడగల్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు


వేల్పూర్: తక్కువ యూరియా వాడుతూ రైతులు సాగు ఖర్చు తగ్గించుకోవాలని రుద్రూరు ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మంజు భార్గవి పేర్కొన్నారు. వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో శనివారం నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అవసరం మేరకే రసాయనాలు వాడి నేలతల్లిని రక్షించాలన్నారు. సాగు నీటిని ఆదా చేస్తూ, పంట మార్పిడి విధానంతో సుస్థిర ఆదాయాన్ని పొందాలన్నారు. యూరియా అధికంగా వాడడంతో పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతోపాటు పెట్టుబడి పెరిగిపోతుందని చెప్పారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యతను వివరించారు.

శాస్త్రవేత్త దుర్గారాణి మాట్లాడుతూ వర్షపు నీటిని కుంటల్లో నిల్వ చేయడంతో వానాకాలం పంట సాగు తర్వాత యాసంగి పంటలకు నీరు అందించడం సులభమవుతుందన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, ఏవో శృతి, మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బొంబాయి గంగాధర్, చిన్నారెడ్డి, వసంత్‌రావు, రాజ్‌ముత్యం, జాన్, రాజేశ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఫాస్ట్ పుడ్ సెంటర్ లో ఒకరిపై దాడి

ఖలీల్ వాడి: నగరంలోని రెండోటౌన్ పీఎస్ పరిధిలో ఫాస్ట్ పుడ్ సెంటర్ మాస్టర్ పై ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడి చేసినట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక వర్ని రోడ్ సమీపంలోని వైన్స్ పక్కన ఉన్న ఫాస్ట్ పుడ్ సెంటర్ కు శనివారం ఇద్దరు వ్యక్తులు వచ్చి డబుల్ ఎగ్ రైస్ ఇవ్వాలని చెప్పగా అందుకు బిల్లు రూ. 90 చెల్లించాలని మాస్టర్ బిజయ్ చెప్పాడు. దీంతో మాకే బిల్లు అడుగుతావా అంటూ అసభ్యపదజాలంతో దూషించారు. ఈ క్రమంలో ఘర్షణ తలెత్తింది. దీంతో అందులో పనిచేసే బిజయ్ అనే వ్యక్తి మెడపై కత్తితో దాడి చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుల్లో ఒకరు నవనాథ్ ను పట్టుకోగా మరొకరు దిలీప్ పరారైనట్లు చెప్పారు. ఫాస్ట్ పుడ్ సెంటర్ నిర్వాహకుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆపరేషన్ సిందూర్‌కు ఉపాధ్యాయుల మద్దతు



నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్అర్బన్: కశ్మీర్ పర్యాటకులపై దాడికి నిరసనగా శనివారం సుభాష్‌నగర్‌లో ఉన్న ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో కొనసాగుతున్న తెలుగు ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో స్వల్ప విరామ సమయంలో నిరసన తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా జాతీయ పతాకాన్ని పట్టుకొని నినాదాలు చేశారు. అనంతరం కోర్సు డైరెక్టర్ శకుంతల మాట్లాడుతూ.. పర్యాటరులపై దాడికి నిరసనగా ఉగ్రవాదులపై ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయమని అన్నారు. ఇందులో ఆర్పీలు కాసార్ల నరేశ్‌రావు, గంటల ప్రసాద్, చింతల శ్రీనివాస్, అజయ్ కుమార్, కేసీ లింగం, నీలవేణి, సంధ్యారాణి, దస్తగిరి, కేవీ రమణాచారి, కృష్ణవేణి, ఉపాధ్యాయులు ఉన్నారు.